***RELEASED FROM***

***CPI(M) State Office***
H.No. 27-28-12, Yamalavari Street,
Governor Pet, Vijayawada -2
PH 0866 - 2577202, Fax : 0866-2577203.
E-mail: cpimap@gmail.com

# వామపక్ష పార్టీలు

**ప్రచురణార్థం/ప్రసారార్థం :**

**విజయవాడ,**
**తేది : 29 ఆగస్టు, 2022.**

**సిపిఎస్ ఉద్యమాలపై నిర్బంధం తగదు**

**వామపక్ష పార్టీల ఖండన**

సిపిఎస్ రద్దు చేయాలని కోరుతూ ఆందోళన జరుపుతున్న ఉపాధ్యాయులు, ఉద్యోగులపై రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధం ప్రయోగించడాన్ని 10 వామపక్ష పార్టీలు ఖండిస్తున్నాయి. 2004 నుండి ఉద్యోగ, ఉపాధ్యాయులకు అమలు అవుతున్న సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి, సామాజిక భద్రతను కల్పించే ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలని వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.

2019 ఎన్నికల సందర్భంగా తను అధికారంలోకి వస్తే వారం లోపు సిపిఎస్ రద్దు చేస్తానని ఇచ్చిన హామీ, అధికారంలోకి వచ్చి 3 సంవత్సరాలు గడుస్తున్నా అమలు చేయనందుకు నిరసనగా ఆందోళన చేస్తున్న వారిని నిర్బంధించడం అప్రజాస్వామికం. రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా అందరు ఉద్యోగ, ఉపాధ్యాయులకు పోలీసుల ద్వారా బైండోవర్ నోటీసులు ఇస్తూ లక్ష, రెండు లక్షల డిపాజిట్ కట్టాలని, పాల్గొనబోమని లేఖలు తీసుకుంటూ, అవసరమైతే క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించడం తీవ్ర అభ్యంతరకరం. ఇప్పటికైనా ప్రభుత్వం సిపిఎస్ రద్దు కోసం ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో ప్రజాస్వామ్య పద్ధతిలో చర్చ జరిపి ఓపిఎస్ విధానాన్ని అమలు చేయడానికి తగు చర్యలు తీసుకోవాలి. ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన నోటీసులను ఉపసంహరించుకొని నిరసన తెలిసే ప్రజాస్వామ్య హక్కును గౌరవించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

(వి.శ్రీనివాసరావు)
సిపిఐ(యం)

(కె.రామకృష్ణ)
సిపిఐ

(వై.సాంబశివరావు)
సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ

(జాస్తి కిషోర్‌బాబు)
సిపిఐ(యంఎల్)

(కాటం నాగభూషణం)
యంసిపిఐ(యు)

(యన్.మూర్తి)
సిపిఐ(యంఎల్) లిబరేషన్

(చిట్టిపాటి వెంకటేశ్వర్లు)
సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ

(బి.ఎస్. అమర్‌నాథ్)
యస్‌యుసిఐ(సి)

(పి.వి.సుందరరామరాజు)
ఫార్వర్డ్‌బ్లాక్

(జానకి రాములు)
రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ